# భారతి

## క్షమాపణలు చెప్పాలి



3 లో...

### మహిళలను కించపరిచేలా.. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

చిత్తూరు, యదార్థవాది విలేఖరి, జూన్9: అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి ఛానెల్‌లో చర్చలు దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరావతి మహిళలకు సాక్షి టీవీ ఛైర్‌పర్సన్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## టీవీ చర్చల్లో మహిళలపై

# అసభ్య విమర్శలు

### యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
### సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం
### మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన



విజయవాడ, యదార్థవాది విలేఖరి, జూన్9: టీవీ చర్చలో అమరావతి మహిళలను వేశ్యయలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు. ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

## చెలరేగిన

# మావోయిస్టులు

### మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం
### ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

రాయ్‌పూర్, యదార్థవాది విలేఖరి, జూన్9: వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. దోంఢ్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.

2వ పేజీలో...

## శరవేగంగా

# రహదారుల నిర్మాణం



2 లో...

- జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి
- రహదారుల నిర్మాణపై సమీక్షలో సిఎం చంద్రబాబు

## కొత్త మంత్రులకు

# శాఖల కేటాయింపు

2వ పేజీలో...

### సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్9: కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .



## కొత్తగా వెయ్యి

# అంగన్‌వాడీల నిర్మాణం



### అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
### జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి
### మంత్రి సీతక్క ఆదేశాలు

హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్9:అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు.సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు–, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు–దివ్యాంగులు–వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు–, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి..

2వ పేజీలో...

# ఎంపికి

## తప్పిన ప్రమాదం

### ఆదిలాబాద్ పట్టణంలో గాలిదుమారం

ఆదిలాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్9: ఆదిలాబాద్ పట్టణంలో గాలిదుమారం బీభత్సం సృష్టించింది. పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో దాదాపు అరగంట పాటు గాలి వాన బీభత్సం సృష్టించింది. రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీ–ల ప్రారంభోత్సవం రోజే క్రీడాకారులు ఉరుకులు పరుగులు పెట్టాల్సి వచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎంపీ గోడం నగేశ్‌కు ప్రమాదం తప్పింది. ఆయన వేదికపైకి వెళ్తున్న సమయంలో ఈదురు గాలుల బీభత్సానికి –టె–ంట్లు– ఎగిరి, కర్రలు విరిగిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను వాహనం ఎక్కించారు. గాలిదుమారంతో క్రీడాకారులంతా క్రీడా పాఠశాలలో తలదాచుకున్నారు. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## మహాలక్ష్మి తో..

# ఆర్టీసీ లాభాలబాట

### ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి
### రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్

2వ పేజీలో...





3వ పేజీలో...

- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

## సమిష్టి నిర్ణయంతోనే

# మేడిగడ్డ నిర్మాణం

హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 9: మంత్రి వర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మా ణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహ ట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్ట స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజనీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీ ష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది.

రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ



కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు– మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు– కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు– తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం

ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పారు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు. గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ– సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాం÷–రతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్యను అణిచివేయొచ్చుననే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి –టైగర్ రిజర్వులో పార్టీ కేంద్ర కమిటీ– సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం




మొదటిపేజీ తరువాయి...

మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు–, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు–దివ్యాంగులు–వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు–, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ఎ÷–లాంట్లు–, పెట్రోల్ బంకులు ఏర్పాటు– చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷–లాంట్లు– ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷–లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు–ంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫావ్ుం కుట్టు– పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు–, ప్లే స్కూల్లకు దీటు–గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు– వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల ధృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.

# మహాలక్ష్మి తో.. ఆర్టీసీ లాభాలబాట

మొదటిపేజీ తరువాయి...

సూర్యాపేట యదార్థవాది ప్రతినిధి, జూన్ 9: మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం సూర్యాపేట బస్ డిపో నందు ఎలక్ట్రిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాలుష్యం నుండి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొన్ని వాతావరణంను కాపాడుకుంటూ ఆర్టీసీ సంస్థ ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటినుండి ఆర్టిసి లో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్ళటం శుభ పరిణామం అని తెలిపారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఎంతగానో కృషి చేసింది కానీ లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్టీసీ అనే ప్రభుత్వ సంస్థను కాపాడుకునేందుకు, ఆర్థికంగా నిలబెట్టేందుకు తగు చర్యలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పాత బస్సులను, డీజిల్ బస్సులను పక్కకి పెట్టి ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేసేందుకు సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరైనాయని వాటిలో ఈరోజు 45 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర రాజధాని, ఔటర్ రింగ్ రోడ్ లోపల, హైదరాబాద్ అనే మహానగరంలో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటుచేసి సామాన్యులకు రవాణా అవసరాలు తీరుస్తూ వాతావరణాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడపడుచులు అందరు ఆర్టీసీ బస్సుల ద్వారా రాష్ట్రము లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని ఇప్పటి వరకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని వాటి ద్వారా తెలంగాణ ఆడపడుచులు 6088 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ఆ డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి నేరుగా



జమ చేయడం జరిగిందని దానితో నేడు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకొని పూర్తి సామర్థ్యంతో రాష్ట్రమంతా బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కాపాడేందుకు మారుతున్న మార్పులను అప్డేట్ చేసుకుంటూ భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చుట్టూ సూర్యాపేట నడుమ నల్గొండ అంటూ తెలంగాణ సాయుధ పోరాటం గుర్తు చేసుకుంటూ ప్రజాప్రభుత్వం లో మారుతున్నా కాలానికి అనుగుణంగా, కార్మికుల సంక్షేమం కోరుకుంటూ నేడు సూర్యాపేట డిపో నుండి హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, కోదాడ లాంటి ప్రాంతాలకి వాతావరణంను కాపాడుకుంటూ 79 ఎలక్ట్రికల్ బస్ లు మంజూరు చేయటం జరిగిందని వాటిలో నేడు 45 ఎలక్ట్రికల్ బస్ లు ప్రారంభం చేయటం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ లో ఎలక్ట్రికల్ బస్ లు నడుస్తున్నాయని త్వరలో నల్గొండ లో కూడా ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేసి బస్ లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు పుట్టింటికి , పుణ్య క్షేత్రాలకి ఉచితంగా ఆర్టీసీ ద్వారా ప్రయాణిస్తున్నారని అన్నారు. ఇందుకు గాను ప్రతి నెల 300 నుంచి 350 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇస్తున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా కార్మికుల సంక్షేమం, భవిష్య నిది, నూతన బస్సులు, కారుణ్య నియామకాలు ఇస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలు ఒక్క నూతన బస్సు గాని, కొత్త ఉద్యోగం గానీ ఇవ్వకుండా ఆర్టీసీని నష్టాల ఊబిలో కురుకొనిపోయేలా చేశారని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేలాది కొత్త బస్సులు, ఉద్యోగాలు నియమించటం జరిగిందని అన్నారు. ఆర్టీసీని పరిరక్షించుకుంటూ గ్రామాలకు రవాణా వ్యవస్థ చేరుకునేలా భవిష్యత్తులో కొత్త బస్సులు కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తంత్రి ఈ సందర్భంగా తెలిపారు

రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యం నుండి వాతావరణాన్ని కాపాడుకునేందుకు కాలుష్య రహిత ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేస్తుందని,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సేవలు అందించి ఆర్థికంగా ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ, ఎమ్మెల్యే లు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల రెడ్డి, వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఎక్సక్యూటివ్ డైరెక్టర్లు ఉపేష ఖాన్,వెంకన్న, జేబీఎం సంస్థ ప్రతినిధి ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా రహదారుల నిర్మాణం

అమరావతి, యదార్థవాది విలేఖరి, జూన్9: రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలని ఇసెం చంద్రబాబు అన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు

మొదటిపేజీ తరువాయి...



గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు– ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కి.మీ పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందిం చాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కి.మీ.పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ– అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి – గాజువాక, గాజులమండ్యం శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్ల ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్పటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి.



విస్మరించిన మీడియా సంస్థగా సాక్షి చరిత్రకెక్కిందంటూ మండిపడ్డారు. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో క్షమాపణలు చెప్పడం వైఎస్ భారతీరెడ్డి బాధ్యత అని షర్మిల స్పష్టం చేశారు. వైఎస్ జగన్ క్షమాపణలు చెప్పడంలో తప్పులేదన్నారు. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడిన ఏ మాట కూడా క్షమించరానిదని ఆమె అభిప్రాయపడ్డారు. అమరావతిపై వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఏపీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని చెప్పారు. ఈ అంశంపై ఇప్పటి వరకు వైసీపీ కానీ, సాక్షి మీడియా కానీ క్షమాపణ చెప్పలేదని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. ఇంకా ఆమె ఏమన్నారంటే.. ఏపీలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కానీ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కానీ కేంద్రంలోని బీజేపీని విమర్శించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే.. మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు మంచి జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అయినా.. నేటికి ఒక్క విభజన హామీ కూడా నెరవేరలేదన్నారు. మోదీ అధికారంలో ఉన్న ఈ పదేళ్లలో ఒక్క విభజన హామీ అమలుపై ఒక్కరు కూడా పోరాటం చేయలేదని చెప్పారు.

## అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు

### రెండు నెల్లోల వాట్సాప్ ద్వారా ఇక అన్ని సేవలు
### స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన చంద్రబాబు



అమరావతి, యదార్థవాది విలేఖరి జూన్9: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు...ఎంఎస్ఎంఈలు ఏర్పాటు- చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు- తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధమైనట్లు- చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటు-లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. టె-క్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ- సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుందని చంద్రబాబు అన్నారు.

## కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ




హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్9: భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

రూపాయల ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో క్యాన్సర్ పేషెంట్‌లు బతకడం లేదని, ట్రీ-ట్‌మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో తాను ఎంతో మందికి సహాయం చేశానని, రాష్ట్రంలోని దాతలు కూడా సహాయం అందించాలనే ఉద్దేశంతోనే ఇలా మీడియా ముందుకు వచ్చానని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సంగారెడ్డి పట్టణంలోని సోమేశ్వర వాడకు చెందిన రాణికి బ్రెస్ట్ క్యాన్సర్ రాగా.. ఈరోజు ఆమెను జగ్గారెడ్డి పరామర్శించారు. ట్రీ-ట్‌మెంట్ కోసం నాలుగు లక్షలు రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 'రాణికి బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది. ట్రీ-ట్‌మెంట్ కోసం ఆర్థిక సహాయం నాలుగు లక్షలు అందించాను. స్పెసిఫిక్‌గా మీడియా ముందుకు రావడానికి ఓ కారణం ఉంది. క్యాన్సర్ ఎవ్వరికీ రావొద్దు. క్యాన్సర్ బాధితులది -టె-న్షన్‌లతో కూడిన జీవితం. క్యాన్సర్ ట్రీ-ట్‌మెంట్ లక్షల రూపాయలతో చితికిపోతున్నారు. లక్షల రూపాయల ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో బతకడం లేదు. పేషెంట్ ట్రీ-ట్‌మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటు-ంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు' అని అన్నారు. నా నియోజకవర్గానికి చెందిన ఆర్థిక స్థోమత లేని పేద క్యాన్సర్ పేషెంట్‌లకు ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నా. మొన్న సదాశివపేటలో క్యాన్సర్ పేషెంట్‌కు 10 లక్షల రూపాయలు, ఈరోజు సంగారెడ్డి పట్టణానికి చెందిన క్యాన్సర్ పేషెంట్‌కు 4 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించాను. నా వద్దకు ఆరోగ్య సమస్యల ట్రీ-ట్‌మెంట్ కోసం సహాయం కావాలని ఎంతో మంది వస్తారు. వారికి నా ద్వారా సహాయం అందుతుంది. కానీ.. ఎన్నడూ మీడియాలో రాదు, అది నాకిష్టం ఉండదు. ఇలా మీడియా ముందుకు రావడానికి ప్రధాన కారణం.. రాష్ట్రంలో ఎంతో మంది దాతలు ఉన్నారు, క్యాన్సర్ పేషెంట్‌లకు వారి ద్వారా సహాయం దొరుకుతుందనే ఉద్దేశ్యంతో మీడియా ముఖంగా అందించడం జరిగింది'

## సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం



**మొదటిపేజీ తరువాయి...**

కమిషన్ నోటీసులు ఇచ్చి న నేపథ్యంలో సోమవారం హరీష్‌రా వు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిష న్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మా ట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారా లు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించిం ది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకో లేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యు మెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మం త్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించిం ది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉ న్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేందప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు వేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

ఆరోపించారు. ఒకవేళ తన కోడలు దోషిగా తేలితే, ఆమెకు మరణశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇటీవల వివాహం చేసుకున్న రాజా రఘువంశీ, తన భార్య సోనమ్‌తో కలిసి హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లారు. అక్కడే రాజా అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రాజా తల్లి ఉమా రఘువంశీ, ఇండియా టుడే టీవీతో మాట్లాడుతూ తన కోడలు సోనమ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తన కుమారుడికి అసలు ఆ ట్రిప్‌కు వెళ్లడం ఇష్టం లేదని, సోనమ్ తమ కుటుంబ సభ్యులకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండానే ఏకపక్షంగా ఫ్లైట్ టికెట్లు బుక్ చేసిందని ఆమె తెలిపారు. “వాడికి (రాజాకు) ఆ ట్రిప్‌కు వెళ్లాలని లేదు. మా కుటుంబానికి చెప్పకుండానే సోనమ్ ఫ్లైట్ టికెట్లు బుక్ చేసింది. ఒకవేళ ఆమె ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటే, ఆమెకు కచ్చితంగా మరణశిక్ష విధించాలి” అని ఉమా రఘువంశీ డిమాండ్ చేశారు. తన కుమారుడిని సోనమ్ బలవంతంగానే మేఘాలయకు తీసుకెళ్లిందని, అక్కడ పక్కా ప్రణాళికతో హత్య చేయించిందని ఆమె ఆరోపించారు. ఈ ఆరోపణలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పోలీసులు ఈ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

కార్యక్రమం నిర్వహిస్తుందని మంథని సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం పుట్టపాక ప్రాథమిక పాఠశాల అధ్వర్యంలో సోమవారం గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవహగాహన కల్పించారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ పిల్లల తల్లి తండ్రుల్లో చైతన్య%శీ% తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ,'బడి ఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికే ప్రభుత్వం బడిబాట నిర్వహిస్తుందని అన్నారు. ఆశయాలకనుగుణ%శ% గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, కావున పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ షిప్ అవార్డు రాగా దాన్ని కొత్త శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, పంచాయతి కార్యదర్శి సరిత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, సిఏలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు...!

- ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు
- మొదటి విడతలో బహుపేదోళ్లకు ఇచ్చాం
- మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం



- ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి



ఖమ్మం, యదార్థవాది విలేఖరి, జూన్ 9: ఏదులాపురం మున్సిపాలిటీ: ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, యదార్థవాది విలేఖరి, జూన్ 9: విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు. పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామని అన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామ స్థాయిలో ఆపద మిత్రలు, పంచాయతీ కార్యదర్శి, విద్యుత్, నీటి పారుదల శాఖ, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ లతో డిజాస్టర్ టీం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు, రాబోయే బుధవారం నాడు మాక్ డ్రిల్ వంటి కార్యక్రమం నిర్వహించి విపత్తు సమాచారం క్షేత్రస్థాయికు చేరుతుందో లేదో పరిశీలిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో గజ ఈతగాళ్ళను గుర్తించామని, మండలంలో అవసరమైన బోట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను, ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తిస్తున్నామని, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు నేరుగా జిల్లా కలెక్టరేట్ నుంచి కాంటాక్ట్ అవుతామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు అవసరమైన పరికరాలు, సేఫ్టీ మేటీరియల్, ఇతర అంశాలపై సమాచారం అందిస్తే వాటిని అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో వినియోగించే పరికరాలు ముందుగా వాడి మనకు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం సభ్యులు ఖమ్మం జిల్లాలో గతంలో అధికంగా వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కూడా కొంత అవగాహన కల్పించాలని అన్నారు. కొత్తగూడెం 6వ బేటాలియన్ అధికారి డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 98 మంది వరకు రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ పట్ల శిక్షణ పొందారని, వీరికి అవసరమైన పరికరాలపై జాబితా అందిస్తామని అన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ , ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి. శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, యదార్థవాది విలేఖరి, జూన్ 9: జిల్లాలోని వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్షించారు. వివిధ కార్యక్రమాలు,పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, టాయిలెట్స్, కిచెన్ షెడ్, వివిధ ప్రభుత్వ భవనాల మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలకు పనులు మంజూరు చేశామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఏఈలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులు మొదలయ్యేలా చూడాలన్నారు. ఇది వరకే మొదలైన పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్లోకి తరలించాలని ఆదేశించారు. అక్కడ అవసరమైన మరమ్మతులు చేయిస్తామని, టాయిలెట్స్ నిర్మిస్తామని, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షం కారణంగా నీరు నిలవకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రజావాణికి 304 దరఖాస్తులు: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. 304 మంది అర్జీలు సమర్పించగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కరించారు. ఆన్లైన్లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డి.ఎం.డబ్ల్యూ.ఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# భూములిచ్చిన రైతులకు నీళ్లివ్వరా.?



చుంచుపల్లి, యదార్థవాది విలేఖరి, జూన్ 9: భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి సీతారామ ప్రాజెక్ట్‌కు ఇక్కడి రైతులు భూములిస్తే వారికి నీళ్లిందివ్వకుండా వేరే ప్రాంతాలకు తరలించుకుపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు సంకుబాపున అనుదీప్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి ఆధ్వర్యంలో సోమవారం చంచుపల్లి తాసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనుదీప్ మాట్లాడుతూ.. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.18 వేల కోట్లతో నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ జిల్లాలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందుతుందని తెలిపారు. భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు నుండి మిగిలిన జిల్లాలకు సాగునీరు వెళ్లడానికి ఇక్కడి రైతులు భూములు ఇచ్చారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఖమ్మం జిల్లాలోని ముగ్గురికి మంత్రి పదవులు రావడంతో ఈ ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి తరలించుకుపోతున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నీరును భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి అందించిన తర్వాతే మిగిలిన జిల్లాలకు ఇవ్వాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు తొగరు రాజశేఖర్, పవన్ నాయక్ ప్రతాప్, రాజేశ్, బొమ్మిడి శ్రీకాంత్, ముత్యాల రాజేశ్, సదా మోహన్, మూడు జయరాం, మందుల జయరాజ్, తేలిక శివ, కనుకుంట్ల రవి, దీపక్, కన్ని, ఓం ప్రకాశ్, గుమ్మడి సాగర్, మాజీ సర్పంచ్ పవన, రవితేజ, జాహిద్, హైమద్, షోయబ్, నగేశ్, మనోహర్, శేఖర్, నవీన్, రమేశ్ పాల్గొన్నారు.

# డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో డిప్యూటీ మేయర్ ఆకస్మిక తనిఖీలు



హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 9: హైదరాబాద్ తార్నాక చౌరస్తాలోని డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కుళ్లిపోయిన చికెన్‌తో బిర్యానీ వండుతున్నారన్న ఫిర్యాదులపై స్పందించిన ఆమె.. రెస్టారెంట్‌లో సోదాలు చేశారు. తనిఖీల సందర్భంగా కుళ్లిన, నాణ్యతలేని ఆహారపదార్థాలను రెస్టారెంట్‌లో గుర్తించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానిపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారులతో మాట్లాడిన డిప్యూటీ మేయర్. రెస్టారెంట్‌లో స్వాధీనం చేసుకున్న ఆహార పదార్థాలకు పరీక్షలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆహార నాణ్యత పాటించని అన్ని హోటల్స్, రెస్టారెంట్స్‌పై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా నగర ప్రజల ఆరోగ్యం, భద్రతను కాపాడటంలో కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. హోటల్స్, రెస్టారెంట్ల యజమానులు తగిన నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలోని అన్ని రెస్టారెంట్లు, హోటల్స్, టిఫిన్ సెంటర్లలో ఫుడ్ సేఫ్టీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చర్యలు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో కీలకమని అభిప్రాయపడ్డారు.

# స్కూల్ బిల్లులు చెల్లించండి

వికారాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 9: పరిగి నియోజకవర్గంలో నిర్మించిన మన ఉరు మన బడి స్కూల్ బిల్లులు చెల్లించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్కి ఆయా స్కూల్ చేర్మన్లు వినతి పత్రం అందజేసారు. మన ఊరు మన బడి స్కూల్ ల నిర్మాణం పూర్తాయి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా మాకు బిల్లులు రాలేదని ప్రభుత్వం దయతలచి మా బిల్లులు చ్చేల్లించాలని లేదంటే ఆత్మహత్యే మాకు శరణ్యమని తెలిపారు. స్కూల్ చేర్మన్ల ఏర్పాటు పార్టీలకు అతీతంగా జరిగిందని కక్షపూరిత చర్యలకు పోకుండా సీఎం రేవంత్ మా బాధలను అర్థం చేసుకొని బిల్లులు చెల్లించాలని లేదంటే స్కూల్స్ 12న ప్రారంభమయ్యే రోజు బిల్లులు రాని స్కూల్స్ కి తాలలు వేసుకుంటామని హెచ్చరించారు.



మహబూబ్‌నగర్, యదార్థవాది విలేఖరి, జూన్ 9: ఒక్కటే బీరు తాగి నా.. రెండు పెగ్గుల మందే తాగాను.. ఇంత శాతం ఎలా వచ్చింది ? అంత రాకూడదు అసలు ఇది సాధారణంగా మద్యం తాగి వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడిన వారి మధ్య సాగే చర్చ. కానీ వాహనదారుల రక్త నమూనాల్లో 30 మిల్లీ గ్రాముల మద్యం మోతాదు దాటితే కేసు నమోదవుతుంది. శారీరకంగా బలంగా ఉంటే ఒకరకంగా.. బలహీనంగా ఉంటే మరోరకంగా ఎంజీలు నమోదవుతుంటాయి. ఇది తెలియకుండా కొంతమంది వాహనదారులు కొద్దిగానే తాగాం కదా అని వాహనాలు నడిపి పోలీసుల చేతికి చిక్కుతున్నారు. తాగి పట్టుబడే వారి విషయంలో న్యాయస్థానాలు సైతం కఠిన వైఖరి అవలంభిస్తున్నాయి. జైలు శిక్షలు విధిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ విస్తృతంగా తనిఖీలను నిర్వహిస్తోంది. ప్రధానంగా జిల్లా కేం ద్రంతోపాటు ప్రధాన పట్టణాల్లో తనిఖీలు సాగుతున్నాయి. జాతీయ రహదారి పొడవునా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి సమయాల్లో మద్యంతాగి ఎక్కువ మంది వాహనాలు నడుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదాలు సైతం అదే సమయంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. గతేడాది జిల్లా వ్యాప్తంగా 1239 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వీరికి న్యాయస్థానం రూ.27,14,300 జరిమానాలు విధించగా 9 మందికి జైలు శిక్షలు సైతం విధించారు. ఈ ఏడాది మరింత విస్తృతంగా అధికారులు తనిఖీలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకు 1239 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా రూ.15, 15,200 జరిమానాలు విధించింగా, ఆరుగురిని జైలుకు తరలించారు. న్యాయస్థానాల కఠిన వైఖరి..: మద్యం తాగి వాహనాలు నడిపే విషయంలో న్యాయస్థానాలు సైతం కఠిన వైఖరిని ఆవలంభిస్తున్నాయి. మనిషి రక్తనమూనాల్లో 30 మిల్లీ గ్రాముల మద్యం మెతాదు నమోదయిందంటే చాలు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇంతకు మించి నమోదైన వారికి జరిమానాలతోపాటు జైలు శిక్షలు విధిస్తున్నారు. ఇప్పటి వరకు విధించిన శిక్షలో రెండు నుంచి పదిరోజుల వరకు మద్యం బాబులకు జైలు శిక్షలు విధించారు. దీంతోపాటు రూ. 2100 నుంచి రూ. 2,500 వరకు మద్యం మోతాదును బట్టి జరిమానా వేస్తున్నారు. అయితే కొందరు మొదటిసారి పొరపాటు జరిగిందని మరోమారు ఇలాంటి పొరపాటు చేయమని పైకోర్టులకు వెళ్లినా ఇదే శిక్షను అమలు చేస్తూ తీర్పులను వెలువరించారు. మొత్తం గా జిల్లాలోని న్యాయస్థానాలు సైతం డ్రంకెన్ డ్రైవ్ విషయంలో కఠిన వైఖరి ఆవలంబిస్తున్నాయి. వాహనదారుల్లో మార్పులు రాకపోతే మాత్రం జైలు జీవితాలు గడపాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. 30 ఎంజీ/100 ఎంఎల్: ట్రాఫిక్ తనిఖీల సమయంలో 30 ఎంజీ/100 ఎంఎల్‌నే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. తక్కువ వస్తే పోలీసు అధికారులు జరిమానాలు విధించి వదిలేస్తున్నారు. బ్రీత్ ఆనలైజర్ పరీక్షలు నిర్వహించినప్పుడు 100 మిల్లీ లీటర్ల రక్తనమూనాల్లో 30మిల్లీ గ్రాముల మద్యం కంటే ఎక్కువగా ఉంటే కేసులు నమోదు చేస్తున్నారు. మద్యం తాగిన వెంటనే వాహనాలు తీసుకొని బయటికి వచ్చి పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతుండడంతో ఒక్కొక్కరికీ 40 నుంచి 210 శాతం వరకు బీఏసీ నమోదు అవుతున్నా పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి. ఒక్క బీర్ తాగినా..: ఒక్క బీరులో సాధారణంగా 750 మిల్లీ గ్రాముల మద్యం ఉంటుంది. బీరు తాగి అదిరక్తంలో కలిసిపోతే బీఏసీ శాతం 40-50గా నమోదు అవుతుం ది. బీరు తాగిన గంటలోపు డ్రంకెన్ డ్రైవ్‌లో చిక్కితే బ్రీత్ ఎనలైజర్‌కు

## 1239 మందిపై కేసులు

దొరికినట్టే ఒకవేళ తాగిన గంట తర్వాత డ్రంకన్ డ్రైవ్‌లో చిక్కితే బీఏసీ 30 శాతం వరకు ఉండే అవకాశం ఉంటుంది. అంటే ఒక్క బీరు తాగి బండి నడిపినా కేసు నమోదు కావడం తప్పనిసరనే విషయం వాహానాదారులు గుర్తించాలి. ఒక్క బీరు తాగితేనే ఈ పరిస్థితి ఉంది. కానీ ప్రస్తుతం యువత రెండు నుంచి ఆరు బీర్లు వరకు తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడుతున్న పరిస్థితి ఉంది. జిల్లాలో నిర్వహించే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఎక్కువగా చిక్కేది దిగువ మధ్య తరగతివారే. వీరిలో ఎక్కువ మంది చీప్ లిక్కర్ తీసుకుంటున్నారు. ఎక్కువ ధర గల మద్యం కంటే చీప్ లిక్కర్‌లో ఆల్కహాల్ శాతం అధికంగా ఉంటుంది. దీంతో శ్వాస పరీక్ష నిర్వహించినప్పుడు బీఏసీ శా తం కూడా ఎక్కువగా నమోదవుతోంది. మనిషి సామర్థ్యం కూడా..: కొంత మంది ఎక్కువ బీర్లు.. మద్యం తాగినా ఒక్కోసారి బ్రీతింగ్ ఎనలైజర్లకు చిక్కరు. మద్యం తాగిన అందరిలో మత్తు ఒకేలా ఉండదు. శారీరకం గా బలమైన వ్యక్తి రక్తనమూనాల్లో మద్యం శాతం తక్కువగా నమోదైతే బలహీనుడి నమూనాల్లో ఎక్కువ శాతం నమోదు అవుతుంది. మద్యం తాగిన మూడు గంటల తర్వాత పరిశీలన చేస్తే నిర్ణీత పరిమితి కంటే తక్కువకు చేరుకునేందుకు అవకాశం ఉంటుంది. మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..: డీ జానకి, ఎస్పీ, మహబూబ్‌నగర్ జిల్లా వాహనదారులు ఎట్టిపరిస్థితుల్లో మ ద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం.. జైలుకు పంపిస్తాం. మద్యం తాగడం చట్టం ప్రకారం నే రం. ఇలా తాగి వాహనాలు నడప డం వలన చాలా వరకు ప్ర మాదాలకు గురవుతున్నారు. దీంతో కుటుంబాలు సైతం ఇ బ్బందులు పడతాయి. మద్యం తాగి వాహనాలు నడిపిన వా రికి న్యాయస్థానాలు జరిమానాలు విధించడంతోపాటు జైలు శిక్షలు విధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించేందు కు నిర్ణ యం తీసుకున్నాం.

కొత్తగూడెం, యదార్థవాది విలేఖరి, జూన్ 9 : రైతాంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సబ్సిడీపై అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐయూకెఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వానాకాలం సీజన్ ముందుగానే ప్రారంభమైన నేపథ్యంలో రైతాంగ మంతా ఎంతో ఆశతో వ్యవసాయ పనులు ప్రారంభించారన్నారు. కాగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకరాకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తున్నట్లు, గతంలో మాదిరిగానే కల్తీ విత్తనాలతో నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులిపేసుకున్నదని, రాష్ట్రాల ప్రతిపాదనలను కనీసం పరిగణలోకి తీసుకోకుండా నామమాత్రపు రేట్లు ప్రకటించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కిశోర్, బానోత్ ధర్మ, మాచర్ల సత్యం, ఈసం శంకర్, పండూరి వీరబాబు, నాగేశ్వరావు, బైరు వెంకన్న, నరేశ్, గాంధీ, గొగ్గేల వెంకటేశ్వర్లు, రామారావు పాల్గొన్నారు.

## మునుగోడులో మాజీ ఎంపీ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి



మునుగోడు, యదార్థవాది విలేఖరి, జూన్ 9: మాజీ ఎంపీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతిని మునుగోడులో బీఆర్ఎస్ నేతలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాధురితో కలిసి రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి వెంకట్ రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, అయితగోని విజయ్‌గౌడ్, ఈద శరత్ బాబు, యడవల్లి సురేశ్ కుమార్, దుబ్బ రాజశేఖర్, దోటి కరుణాకర్, జిట్టగోని మల్లేశ్, పద్మారావు, పందుల రసూల్ బాయి, కుమార్, సురిగి రవి, లింగస్వామి, వనం లింగయ్య, పందుల సురేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూళ్లు బాగు చేయండి..

అదిలాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 9: ర్కారు బడిలో భద్రత కరువుతుంది. ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాల భవనాలను నిర్మించిన ప్రభుత్వం ఏళ్ల తరబడి వాటి నిర్వహణను విస్మరించడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. దీంతో పా త భవనాలు ఎప్పుడు కూలుతాయో నన్న భయం విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తోంది. పేరుకి ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ అందులో పిల్లలు చదువుకోవడానికి నిర్మించిన భవనాలు గోడలకు రంగులు వెలిసిపోవడం పగుళ్లు తీరడం స్లాబుపై రంధ్రా లు పడి వర్షాలు కురిస్తే క్లాస్ రూముల్లో కురిసే బడులు సైతం ఉన్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో మొత్తం 723 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 300 పైగా ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించినవేనని విద్యాశాఖ అధి కారులు తెలిపారు. కుబీర్ మండలంలోని అంతర్నీ గ్రామం లో శుక్రవారం ప్రాథమిక పాఠశాల పాత భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ భవనం 30 ఏళ్ల క్రింద నిర్మించగా వర్షాలకు భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరు కోవడం గోడలకు రంధ్రాలు ఏర్పాటుతో ఇటీవల కురిసిన వర్షాలకు తడి ఎక్కువై ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ పిల్లలు ఉపాధ్యాయులు లేక పెను ప్రమాదం తప్పింది. సాయికుమార్ ప్రసాద్ ఇద్దరు పిల్లలు పాత భవనం వరండాలో ఆడుకోవడం వల్ల ఆ ప్రాంతంలో స్లాబు కూలక లోపలి భాగం కూలగా వరండాలోని స్లాబు పెచ్చులు పిల్లలపై పడడంతో ఇద్దరికీ గాయాలైన సంగతి తెలిసింది. నిర్మల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల భవనం కూడా శిథిలావస్థకు చేరుకోగా వర్షం కురిస్తే క్లాస్ రూమ్‌లో నీరు వస్తుందని స్లాబు పెచ్చులు కూలిపోతున్నాయని విద్యార్థులు తెలిపారు. కుబీర్ గొల్లమోడా దిల్వార్పూర్ లక్ష్మణ్ చందా సారంగాపూర్ బాసర ముథో ల్ తానూర్ కుంటాల తదితర మండలాల్లో కూడా వివిధ పాఠశాలలో పాఠశాల పురాతన భవనాలు శిథిలావస్థకు చేరుకొని ఎప్పు డు కూలుతాయో.. అన్న భయం నెలకొంది. వానకా లం ప్రారంభకోడదు భారీగా వర్షాలు కురిస్తే భవనాల భద్రత దృశ్య పిల్లలను మరో గదిలోకి షిఫ్ట్ చేయడం లేదా పాఠశాలకు సెల వు ప్రకటించే పాఠశాలను కూడా జిల్లాలో ఉన్నట్టు విద్యావంతులు తెలిపారు. జిల్లాలో మన ఊరు మనబడి అమ్మ పాఠశాల కింద కొన్ని బడులను మెరుగుపరిచినప్పటికీ కొన్ని బడులు ఇప్పటికీ పాత భవనంలోనే క్లాసుల నిర్వహణ చేపడుతున్నారు. కొన్ని పాఠశాలలో పాత భవనాలకు రంధ్రాలు పగుళ్లు ఏర్పడి పాములు తేళ్లు పాఠశాలలో కనిపిస్తున్నాయి. మరుగుదొడ్లు మూత్రశాల లు ఉన్న నిర్మాణ లేక దుర్గంధం వెదజల్లుతోంది. పాఠశాలలో ప్రహరీ కూడా లేకపోవడంతో రక్షణ కరువు అవుతుంది. పాఠశాలలో అటెండర్లు కొన్ని పాఠశాలలో ఉన్న దినసరి అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం తొలగించింది. పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగి క్రిమి కీటకాలు చేరుతున్నాయి. కిటికీలు తలుపులు ధ్వంసం పాఠశాల రికార్డులకు భద్రత లేని పాఠశాలలో కూడా ఉన్నాయని విద్యావంతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో 90 శాతం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల పిల్లలే కావడంతో అనుకోని ప్రమాదం జరిగి ఏదైనా ఘటన జరిగితే ఆ కుటుంబాల పరిస్థితి ఏం కావాలని విద్యావేత్తలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతా ల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను వెంటనే కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రెం డు రోజుల క్రితం కుబీర్ మండలంలోని అం తర్నీ పాఠశాల స్లాబు భవనం కుప్పకూలడం ఇద్దరు పిల్లలు గాయాలతో బయటపడ్డారు. తరగతులు నిర్వహిస్తున్నప్పుడు ఆ భవనం కూలితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించడానికి కష్టంగా ఉంది. ఈ ఘటనను ప్రభు త్వం సీరియస్గా తీసుకొని అంతర్నీ పాఠశాల భవనాన్ని పూర్తిగా జెసిబిల సాయంతో కూల్చివేశారు. అదేవిధంగా జిల్లాలోని 19 మండలాల్లో నిర్మల్ భైంసా ఖానాపూర్ పట్టణాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకుని తరగతి గదులు నిర్వ హిస్తున్న పాఠశాల వివరాలను 24 గంటల్లోనే నివేదిక రూపంలో అందించాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో ఆయా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు తమ పాఠశాలలో ఉన్న శిథిలావస్థ భవనాల వివరాలు ఫోటోలతో సహా విద్యాశాఖ ఆధ్వర్యంలో నివేదికను అందించారు. జూన్ 12 నుంచి ప్రభుత్వ పాఠశాలలు తిరిగి తెచ్చుకోవడం వానాకా లం సీజన్ ప్రారంభం కావడంతో ఈ సీజన్లో పాత భవనాలు కూలిస్తే తరగతులు నిర్వాణకు ఇబ్బందులు ఏర్పడతాయని కొందరు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. అసలే ఆర కోరని వసతుల మధ్య విద్యావ్యవస్థను అమలు చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యా యులకు కొత్త చిక్కులతో వారు మరింత ఇబ్బంది గురిఅయ్యే అవకాశముంది. శిథిల భవనాలను కూల్చివేస్తాం: - కలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రాంతా ల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను కూల్చివేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వానాకాలం సీజన్ రావడంతో విద్యార్థుల భద్రత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఏఈలు పాత భవనాలను పరిశీలించి ఏఏ భవనా లు కూల్చివేతకు అనుకూలమైన నివేదిక అంటిన వెంటనే వాటిని కూల్చివేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. కూల్చివేసిన భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు సమకూర్చిన వెంటనే భవనా లు నిర్మిస్తాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



గుర్రంపోడ్, యదార్థవాది విలేఖరి, జూన్ 9: పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీపీఎస్‌డీఎఫ్ జిల్లా సెకటరీ గుండగోని సతీశ్ గౌడ్ అన్నారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం గుర్రంపోడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.మంజులకు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్ గౌడ్ మాట్లాడుతూ.. గత 16 నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి గ్రాంట్ రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శులు తమ జీతాల నుండి ఖర్చు చేస్తూ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ జీతం నుండి ఖర్చు పెట్టుకోరన్నారు. డబ్బులు పెట్టలేక కార్యదర్శులు అప్పులపాలు అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైన పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్యం పట్టించుకుని పెండింగ్ బిల్లులు చెల్లించి, గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారించకపోతే సమస్త పంచాయతీ కార్యదర్శిలు కూడా సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సీహెచ్. నాగరాజు, ఎన్.సైదులు, ఎన్.జగదీశ్, పి.ప్రశాంత్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ అభివృద్ధే మా లక్ష్యం: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



బండ్లగూడ, యదార్థవాది విలేఖరి, జూన్ 9: రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే తమ లక్షమని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. సోమవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో రూ.5.81 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులు, సన్ సిటీ బాలాజీ పాపాలల్ స్వీట్ హౌస్ వద్ద నిర్మాణ పనులు,తిరుమల హిల్స్, శ్రీనివాస నగర్, ఇంద్రారెడ్డి కాలనీలో, విఘ్నేశ్వరా కాలనీ, కేకే నగర్ ఫేస్-2, వెంకటేశ్వర కాలనీ, శివసాయి నగర్, విష్ణుప్రియ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, రోడ్డు వెడల్పు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామన్నారు.

## యువకుడు అనుమానాస్పద మృతి

తిరుపతి, యదార్థవాది విలేఖరి, జూన్ 9: తిరుపతి రూరల్, శ్రీనివాసపురంలో యువకుడు అనుమానస్పద స్థితి లో మృతి చెందాడు మృతుడు ఉప్పల మాలపల్లి లో నివాసముంటున్న సాయి (26)గా పోలీసులు గుర్తించారు. స్నేహితులతో కలిసి మద్యం సేవించి అర్ధరాత్రి ఫోన్లో గట్టిగా మాట్లాడిన వైనం. ఫ్రెండ్స్ ప్రశ్నించగా పర్సనల్ విషయం అంటూ మాట దాటవేసాడు. సోమవారం ఉదయం ఇంటి పక్క సందులో గాయాలతో పడి ఉన్న వ్యక్తిని గమనించిన స్థానికులు మృతుడి ఫ్రెండ్స్ కు సమాచారం అందించారు. మృతుడు పుత్తూరు కు చెందిన భార్గవి తో వివాహం చేసుకొని ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మద్యం మత్తులో ప్రమాదం జరిగిందా...? ఆత్మహత్య చేసుకున్నాడా..? మృతుడి మరణం వెనుక మరేమైనా కారణాలు ఉన్నాయా ...? అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.

న్యూఢిల్లీ, యదార్థవాది విలేఖరి, జూన్ 9: మెదడులో కణుతులు (బ్రెయిన్ ట్యూమర్) వృద్ధులకే వస్తాయనే భావన ఉంది. కానీ ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా బాలలు, 20-30 ఏండ్ల యువతలోనూ బ్రెయిన్ ట్యూమర్ల కేసులు పెరుగుతున్నట్లు వైద్యులు తెలిపారు. వీరిలో అత్యధికులకు రోగ నిర్ధరణ చాలా ఆలస్యంగా జరుగుతున్నదని వెల్లడించారు. ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవడం, సకాలంలో చికిత్స చేయించుకోవడం, తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తుండటం తప్పనిసరి అని వివరించారు. నేషనల్ బ్రెయిన్ ట్యూమర్ సొసైటీ వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం బ్రెయిన్ ట్యూమర్స్ కేసుల్లో 5.7 శాతం మేరకు 0-19 ఏండ్ల మధ్య వయస్కులకు వస్తున్నాయి. వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఉదయం పూట వాంతులు అవడం, తలనొప్పితోపాటు వాంతులు రావడం, చూడటం, వినటం, మాట్లాడటంలో సమస్యలుబీ నడవటం ఇబ్బంది కరంగా ఉండటం, మానసిక స్థితిలో ఆకస్మిక మార్పులు, మెదడులో మెరుపులు మెరిసినట్లు ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఎలాంటి పరీక్షలు చేయించాలి?: ఎంఆర్ఐ లేదా సీటీ స్కాన్స్ చేయిస్తే బ్రెయిన్ ట్యూమర్లను గుర్తించవచ్చు. హానికరం కాని ట్యూమర్లను శస్త్ర చికిత్స ద్వారా పూర్తిగా తొలగించవచ్చు. దీర్ఘకాలిక నష్టాన్ని నివారించాలంటే, ముందుగానే ఈ లక్షణాలను గుర్తించి, చికిత్స చేయించాలి.

# స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్లకు లైన్ క్లియర్

అదిలాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 9: తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్కూల్స్ కోసం ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. విద్యార్థులను చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచి.. క్రీడలలో శిక్షణ అందించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా పాఠశాలలను నిర్వహిస్తోంది. అయితే ఇందులో అడ్మిషన్ కోసం చాలా మంది వెయిట్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు టైమ్ వచ్చింది. తెలంగాణ క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతి ప్రవేశానికి సంబంధించిన ప్రవేశాల ప్రక్రియ షురూ అయింది. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఎంపిక ప్రక్రియ జరగనుంది. సీట్ల వివరాలు: హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల కోసం ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. హకీంపేట్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు. కరీంనగర్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు, ఆదిలాబాద్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు ఉన్నాయి. అంటే మె?త్తం 120 సీట్లలో 60 బాలురకు, 60 బాలికలకు అన్నమాట. ఎంపిక ప్రక్రియ మూడు విధానాల్లో జరుగుతుందని గుర్తుంచుకోవాలి. 16-06-2025 నుంచి 19-06-2025 మధ్య మండల స్థాయి ఎంపిక జరుగుతుంది. 23-06-2025 నుంచి 26-06-2025 మధ్య జిల్లా స్థాయి సెలక్షన్ ఉంటుంది. 01-07-2025 నుంచి 05-07-2025 వరకు రాష్ట్ర స్థాయి ఎంపిక చేస్తారు. ఇందులో ఎంపికైన వారి మెరిట్ ఆధారంగా తీసుకుంటారు. ఫిజికల్ పరీక్షలు(27 మార్కులు) 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బాడీ జంప్, 800 మీటర్ల రన్, 6ఙ10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు. ఈ పరీక్షలు చేస్తారు. ఇందులో ప్రతీదానికి 3 మార్కులు ఉంటాయి. మె?త్తం కలిపితే 27 మార్కులు అవుతాయి. మెడికల్ పరీక్షలు : వయసు ధృవీకరణ, పోస్టర్, బోన్ అబ్ నార్మలిటీస్ పరీక్షలు చేస్తారు. పుట్టిన తేదీలు : 01-09-2016 నుంచి 31-08-2017 మధ్య జన్మించి ఉండాలి. అంటే 8 నుంచి 9 సంవత్సరాల వయసు. ముఖ్యమైన వివరాలు: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మొదలైంది. విద్యార్థులు వివరాలు నమోదు చేసుకోవచ్చు. పరీక్షలు నిర్వహించే ప్రదేశం, తేదీలు, ఇతర వివరాలకు సంబంధిత జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారిని సంప్రదించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# ఆ సేవలు బంద్...

విజయవాడ, యదార్థవాది విలేఖరి, జూన్ 9: ఏపీ సచివాలయాల్లో సేవలు బంద్.. కారణం అదే! ఏపీ ప్రభుత్వం ప్రజలకు కీలక సమాచారం ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయడం హాట్ టాపిక్ గా మారింది. జూన్ 10 మంగళవారం రాత్రి వరకు సేవలను నిలిపివేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ శివప్రసాద్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. అయితే సాంకేతిక అంశాలతోనే ఈ సేవలకు అంతరాయం కలుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే దీనిపై పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగులు ప్రచారం చేస్తున్నారు. సేవలు నిలిచిపోతాయని ముందుగానే ప్రజలకు సూచించారు. అయితే ఇది ఒక హాట్ టాపిక్ అవుతోంది. ప్రస్తుతం రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ సాగుతోంది. ఇంకోవైపు విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులకు ధృవపత్రాలు అవసరం అవుతాయి. ఇటువంటి సమయంలో ఆన్లైన్ సేవలు నిలిపివేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ సేవా పోర్టల్ ను మైక్రోసాఫ్ట్ క్లౌడ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ డేటా సెంటర్కు మై గ్రేట్ అవుతోంది. ఈ డేటా మార్పిడి ప్రక్రియ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలు, మీసేవ కేంద్రాల్లో కొన్ని ముఖ్యమైన ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చు అని అధికారులు ముందుగానే వెల్లడించారు. ముఖ్యంగా తాత్కాలికంగా నిలిచే ముఖ్యమైన సేవలపై స్పష్టతనిచ్చారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం, సమగ్ర ధ్రువీకరణ పత్రం, భూమి మ్యూటేషన్లు, ఇళ్ల స్థలాల దరఖాస్తులు, వృద్ధాప్య ధ్రువీకరణ పత్రం, వివాహ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు సంబంధిత సేవలు, రెవెన్యూ సేవలు, వాటర్ ట్యాక్స్, ప్రాపర్టీ టాక్స్ పేమెంట్లు, పట్టణ పరిపాలన శాఖ సేవలు, మత్స్య శాఖ సేవలు నిలిపి వేస్తున్నట్లు చెప్పింది. అయితే ఈ ధ్రువీకరణ పత్రాల కోసం సచివాలయాలకు వెళ్తున్న వారికి నిరాశ ఎదురవుతోంది. అయితే ఇది తప్పకుండా చేయాల్సిన మార్పు అని? మంగళవారం రాత్రి నుంచి యధాతధంగా సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈ ఆన్లైన్ మార్పుల ప్రభావం అన్ని ప్రభుత్వ సేవలపై ఉండదని కూడా అధికారులు చెబుతున్నారు. ఆధార్ అప్డేట్స్ బ్యాంకు సేవలు, పలు కేంద్ర ప్రభుత్వం స్కీములు, నాన్ రెవెన్యూ ఆధారిత సేవలు వంటి కొన్ని సేవలు మీ సేవ కేంద్రాల్లో యధావిధిగా అందుబాటులోకి ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసర పనుల కోసం ముందుగానే అవసరమైన ధ్రువీకరణ పత్రాలు లేదా అప్లికేషన్లు చేసుకోవాలని సూచిస్తున్నారు. అంతరాయం ముగిసిన వెంటనే సేవలు మళ్లీ పూర్వస్థితికి తీసుకొస్తామని చెప్పుకొస్తున్నారు. మొత్తానికి అయితే సచివాలయాల సేవలకు అంతరాయం కలుగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ



రామగుండం, యదార్థవాది విలేఖరి, జూన్ 9: పాలకుర్తి మండలంలోని ఈసాలతకళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి, మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవి. సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు. అలాగే శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ "అంబేద్కర్ గారి విలువలు, చరిత్ర గురించి గ్రామీణ స్థాయిలో పిల్లలకి మరియు యువతకి తెలియజేయడం మన బాధ్యత. ఈ విగ్రహం కొత్త తరం యువతకి మార్గదర్శిగా నిలవాలి," అని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసాలతకళ్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ముంబయి, యదార్థవాది విలేఖరి, జూన్ 9 : భారతదేశంలో అత్యంత ధనిక రాష్ట్రమైన మహారాష్ట్ర పాఠశాల విద్యలో కొత్త పథకాన్ని ప్రకటించింది. 1వ తరగతి నుండి విద్యార్థులకు ప్రాథమిక సైనిక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. దేశభక్తి, క్రమశిక్షణ, శారీరక దఢత్వాలను చిన్న వయసు నుండే విద్యార్థుల్లో పెంపొందిస్తామని, ఈ శిక్షణ కోసం 2.5 లక్షల మంది మాజీ సైనికులను నియమిస్తామని, దీనిని దశలవారీగా అమలు చేస్తామని ప్రకటించింది. చిన్న వయసు పిల్లలకు సైనిక శిక్షణ అందించడం అనేది మానసిక, మేధో వికాసానికి హానికరం. బాల్యంలో విద్య ఆలోచనా సామర్థ్యం, సజనాత్మకత, ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించాలి. అలా కాకుండా గుర్తింపు, గుడ్డి విధేయత నేర్పించకూడదు. ఈ సైనిక శిక్షణ వారి మనసులో 'ఎవరో తెలియని శత్రువు' గురించి అనవసర భయాన్ని కలిగించవచ్చు. ఇది వారి సున్నితమైన మనసును దెబ్బతీసి, మానసిక సమస్యలకు దారితీస్తుంది. మహారాష్ట్ర విద్యారంగంలో అనేక సమస్యలున్నాయి. వాటన్నింటినీ పక్కన పెట్టి మరీ ఫడ్నవీస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకురావడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం: మహారాష్ట్రలోని పాఠశాలలను మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల కొరత వేదిస్తుంది. సవాళ్ల ను అదిగమించడంలో విధానపరమైన అనేక లోపాలున్నాయి. దీనివల్ల విద్యార్థుల మార్కులు తగ్గడం, తరగతి గదులు తగ్గిపోవడం, కనీస సౌకర్యాలూ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో తక్కువగా ఉన్న వనరులను, సమయాన్ని ఈ శిక్షణ కోసం ఉపయోగించడం వల్ల సంక్షోభానికి దారితీస్తుందని విద్యారంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ స్కూళ్ల మూసివేత: ఎఎస్ఆర్ఈ నివేదిక ప్రకారం మహారాష్ట్రలో విద్యారంగ పరిస్థితి ఆందోళనకరంగా ఉ నివేదికలో పేర్కొంది. బిజెపి ప్రభుత్వం విద్యను దీర్ఘకాలిక దష్టితో చూడ్డం లేదనే విమర్శలున్నాయి. రాష్ట్ర సొంత పాఠ్యాంశాలు, పుస్తకాలను వదిలేసి సిబిఎస్ఇ పాఠ్యాంశాలను హడావిడిగా ప్రవేశపెట్టింది. ఇది 2.1 కోట్ల విద్యార్థులు, 6.8 లక్షల ఉ పాధ్యాయులు, 1.11 లక్షల స్కూళ్లపై ప్రభావం పడింది. ఈ సమయంలో సైనిక శిక్షణకు ప్రాధాన్యతనివ్వడం నిజమైన విద్యావసరాలను నిర్లక్ష్యం చేయడమే. ప్రజాస్వామ్య విలువలకు ముప్పు: ఈ పథకం గురించి విస్తత చర్చ జరగలేదు. ప్రభుత్వం మేధావులతో, విద్యావేత్తలతో, మానసిక నిపుణులతో సంప్రదించ లేదు. ప్రశ్నలను ఆహ్వానించలేదు. బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వేగంగా అమలు చేయాలనుకుంటుంది. ఈ పథకం ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) గతంలో ప్రతిపాదిం చిన సైనిక్ స్కూల్ మోడల్‌కు ఆధారంగా ఉంది. కీలకమైన విద్యారం గంలో ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తాయి. సంఘ్ పరివార్ ప్రభావం: రిపోర్టర్స్ కలెక్టివ్ సంస్థ నివేదిక ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం 67% సైనిక్ స్కూళ్ళను సంఘ్ పరివార్, బిజెపి నాయకులు, వారి మిత్రులకు అప్పగించింది. విద్యను "హిందూ రాష్ట్ర" ఆదర్శాల ప్రకారం మార్చడం ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఇది సమా జంలో సైనికీకరణను పెంచే ప్రమాదాన్ని సూచిస్తుంది. ఈ పథకం విద్యా వ్యవస్థలో కొత్త సమస్యలను తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇది పిల్లల సజనాత్మకత, స్వేచ్ఛను హరించడంతో పాటు "దేశభక్తి" పేరుతో పిల్లలను సైనికీకరిస్తుంది. థామస్ ఎడిసన్ చెప్పినట్లుగా "విద్య ప్రధాన లక్ష్యం ప్రజలు ఎలా ఆలోచించాలో నేర్పడం" కానీ సైనిక విద్య "గుర్తింపు, విధేయత" లను నేర్పిస్తుంది. ఈ నిర్ణయంపై విస్తృత పరిశోధన, బహిరంగ చర్చ అవసరమనేది విశ్లేషకుల భావన.

## డా: వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మంత్రి పదవి: .సి.ఎఫ్ హర్షం



వనపర్తి, యదార్థవాది విలేఖరి, జూన్ 9: డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందున వెనుకబడిన కులాల సమాఖ్య బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి ఘనంగా ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి డాక్టర్ వాకిడి శ్రీహరి ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అదేవిధంగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లను కేటాయించాలని అదే పద్ధతిలో మిగతా రాజకీయ పార్టీలన్నీ కూడా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించి బీసీల పట్ల నిజాయితీలు నిరూపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గౌ సోనియా గాంధీ రాహుల్ గాంధీలకు మరియు గౌ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు . మిగతా పార్టీలు కూడా అదే విధంగా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు . వెంటనే బీసీల కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు అమడబాకుల ధన్వాడ వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## కనిపించని శక్తి దేవుడు !

తిరుమల, యదార్థవాది విలేఖరి, జూన్ 9: దేవుడు విద్యుచ్ఛక్తి లాంటివాడు. విద్యుత్తును ఒకసారి చూపమని అడిగితే ఎవరూ చూపించలేరు. విశాల విశ్వంలో సంభవించే నిరంతర పరిణామాలకు కారణమవుతున్నది, మనిషి మేధ అందుకోలేకపోతున్న అజ్ఞాతశక్తి- ఒకటే. గాలిలోని ప్రాణవాయువు జీవి కళ్లకు కనపడనంత మాత్రాన లేకుండా పోదు. దాన్ని జీవశక్తిగా నమ్ముతున్నప్పుడు జీవులకు ప్రాణం పోస్తున్న ఆ శక్తిని దేవుడనడానికి అభ్యంతరం ఉండకూడదు. దేవుడు లేడనేవారి మనోభావనలను నిరసించి గాయపరచడాన్ని హైందవ సనాతన ధర్మం ఎన్నడూ ఆమోదించలేదు. ఉన్నాడని చెప్పేందుకు తార్కిక వాదనలను వినిపించింది. దేవుడంటే ఎవరేది చెప్పినా వినగల సహనం నేర్పించింది. చార్వాకుడి నాస్తిక వాదాన్ని కించపరచలేదు. ఋషులకిచ్చిన గౌరవమే ఆయనకు ఇచ్చింది. విశ్వమంతా నిండి ఉన్న చైతన్యమంతా దేవుడేనని, అతడు రూపగుణ విశేషాలుండని తనలోనే ఉన్న దివ్య చైతన్యమని,

## ఆడుతు.. పాడుతు పని చేస్తుంటే!

**స్వీడన్ కార్పొరేట్ సంస్కృతిలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై ప్రశంసలు**

**ఆకర్షిస్తున్న భారత సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వీడియో**



న్యూఢిల్లీ, యదార్థవాది విలేఖరి, జూన్ 9: పని-వ్యక్తిగత జీవితం సమతుల్యత అనేది ఒక సాధారణ పదంలా అన్పించవచ్చు. కానీ యూరప్‌లో దానిని జీవన వేదంలా భావించడమే కాక, దానిని ఆచరణలో అమలు చేసి చూపిస్తారని ఒక భారత సాఫ్ట్‌వేర్ డెవలపర్ అభిప్రాయపడ్డారు. స్వీడన్‌లో పనిచేస్తున్న అశుతోష్ సమల్ ఇన్‌స్టాలో దీని గురించి పోస్ట్ చేసిన వీడియో నెటిజన్లను ఆకర్షిస్తున్నది. ముఖ్యంగా ఆడుతు పాడుతు పనిచేసే విధానాన్ని తన వీడియోలో పేర్కొన్నారు. స్వీడన్‌లో సాధారణంగా ఉద్యోగులు పనిని ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తారని, కొన్ని కార్యాలయాల్లో పని ప్రారంభానికి ముందు ఉచితంగా అల్పాహారం కూడా అందజేస్తారని తెలిపారు. పని ప్రదేశాలలో ఎలాంటి డెస్కుల కేటాయింపు ఉండదని, సీఈవో సహా ప్రతి ఒక్కరినీ వారికి ఇష్టమైన ప్రదేశంలో కూర్చోబెడతారని, అధికార క్రమాన్ని తొలగిస్తారని, అందరూ ఒకటే స్థాయి అని, ప్రయోషన్ల కోసం పోటీ పడక్కర్లేదని, సీఈవో కూడా కొన్ని సార్లు ఉద్యోగుల పక్కనే కూర్చుని పని చేస్తుంటారని సమల్ పేర్కొన్నారు. పని సమయంలో విరామాలు తీసుకోవడాన్ని ప్రోత్సహిస్తారని, నచ్చిన ఆటలు ఆడుకోవచ్చునని, కాఫీ తాగుతూ ఆస్వాదించవచ్చునని, వేసవి కాలంలో కొన్ని కార్యాలయాల్లో పని గంటలను 8 నుంచి ఏడు గంటలకు కుదిస్తారని తెలిపారు.

### కార్మిక సంక్షేమ మండలి వైస్ చైర్మన్‌గా వెంకట శివుడు యాదవ్

అమరావతి, యదార్థవాది విలేఖరి, జూన్ 9: అనంతపురంకు చెందిన టీడీపీ నాయకుడు వెంకట శివుడు యాదవ్ ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి వైస్ చైర్మన్‌గా నియమితులై సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి కార్యాలయంలో జరిగింది. పదవి స్వీకరణ అనంతరం ఆయన కార్మిక శాఖ సెక్రటరీ మరియు కమిషనర్ ఎం.వి. శేషగిరి బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట శివుడు మాట్లాడుతూ... కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తానని, 1987లో రూపొందిన కార్మిక సంక్షేమ నిధి చట్టం ప్రకారం పరిధిలోకి వచ్చే కార్మికుల సంక్షేమం కోసం తనవంతు సేవలందిస్తానని తెలిపారు. తనకు ఈ పదవి లభించడం వెనుక తెలుగుదేశం పార్టీ నేతలు చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. తెలుగుదేశం మరోసారి బీసీల పార్టీ అని ఈ నియామకం స్పష్టంగా చాటిందని వ్యాఖ్యానించారు. పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని, జీవితాంతం పార్టీకి అండగా ఉంటానని ఆయన తెలిపారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడంపై పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ కమిషనర్ ఎ. గణేషన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ అహమ్మద్ అలీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.







అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో సందడిగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలను 'అన్నపూర్ణ స్టూడియోస్' సంస్థ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. అఖిల్- జైనబ్ వివాహం ఈ నెల 6న శుక్రవారం నాగార్జున నివాసంలో జరిగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, సినీ అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు దంపతులు, కోలీవుడ్ హీరో సూర్య, డైరెక్టర్ వెంకీ అట్లూరి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. మరికొందరు సినీ ప్రముఖులతోపాటు- రాజకీయ నాయకులు, క్రీడాకారులు విచ్చేశారు. హైదరాబాద్ నగరంలో పుట్టి పెరిగిన జైనబ్ పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. థియేటర్ ఆర్టిస్ట్‌గా, పెయింటర్‌గానూ ఆమెకి మంచి పేరుంది. పలు దేశాల్లో ఆమె తన పెయింటింగ్స్‌తో ప్రదర్శనలు నిర్వహించారు. ఆమె సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ కూడా! కొన్నేళ్లుగా అఖిల్... జైనబ్ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ ఇద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు.

# నీ ప్రేమ నిరంతర ప్రయాణం

## విఘ్నేష్‌కు విషెస్ చెప్పిన నయనతార



కోలీవుడ్ రొమాంటిక్ కపుల్స్‌లో లేడీ సూపర్ స్టార్ నయనతార, దర్శకుడు విఘ్నేశ్ శివన్ జంట ఒకటి. సుమారు ఏడేండ్ల పాటు- ప్రేమించుకున్న వారు పెద్దల అంగీకారంతో వివాహ బంధంతో ఒకటయ్యారు. పెళ్ళైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రుల య్యారు. ఇక నేడు ఈ జంట మూడో పెళ్లిరోజు. ఈ సందర్భంగా విఘ్నేశ్ శివన్‌కు నయన్ సోషల్ మీడియా ద్వారా స్పెషల్‌గా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపింది. విఘ్నేశ్‌పై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ.. క్యూట్ ఫొటోలను కూడా పంచుకుంది.. ఒకరిపై ఒకరు అంతగా ఎలా ప్రేమ చూపుతారే? ఇది ఎప్పటికీ సమాధానం దొరకని ఆశ్చర్యపరిచే విషయం. కానీ.. నీ రూపంలో దానికి నాకు సమాధానం దొరికింది. నీ ప్రేమను వర్ణించడానికి నాకు మాటలు చాలవు. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు. ఇద్దరిగా ప్రారంభమైన మన ప్రయాణం నలుగురుగా మారింది. ఇంతకు మించి కోరుకోవడానికి ఏముంది. స్వచ్ఛమైన ప్రేమ ఎలా ఉంటుందో నువ్వు నాకు చూపించావు. నా జీవిత భాగస్వామికి పెళ్లి రోజు శుభాకాంక్షలు' అంటూ నయనతార శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అవి చూసిన నెటిజన్లు నయన్-విఘ్నేశ్ జంటకు శు భాకాంక్షలు చెబుతున్నారు.

## మణిరత్నంతో సినిమా చేయాలని ఉంది: అమీర్ ఖాన్

తరచు వార్తల్లో నిలిచే బాలీవుడ్ స్టార్ హీరోలో అమీర్ ఖాన్ ఒకరు. హింది తో పాటు తెలుగు, తమిళం భాషలోనే కాకుండా దక్షిణాదిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన. విభిన్న కథలు, విభిన్న పాత్రలతో ఆడియన్స్‌ని అలరిస్తూ ఉంటారు. ప్రస్తుతం 'సీతారే జమీన్ పర్ ' అనే చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రజంట్ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాజాగా తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. 'సౌత్‌లో నాకు మణిరత్నం సినిమాలు అంటే చాలా ఇష్టం. ఆయన మంచి విజనరీ. ఎలాంటి సినిమాలను అయినా చాలా బ్యాలెన్స్



చేయగలరు.. చెన్నై వెళ్ళినప్పు డల్లా ఆయనను కలుస్తుంటాను. ఎన్నో సార్లు మేమిద్దరం కలిసి పని చేయాలని అనుకున్నాం కానీ ఏదో ఒక అడ్డంకి వచ్చేది. ఓ సారి మా ఇద్దరి కాంబోలో 'లజో' అనే మూవీ కూడా అనుకున్నాం. కానీ, అనుకోని కారణాలతో అది చేయలేకపోయాం.

## కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే: అవికా గోర్



యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటివల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టేజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్ధతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.



## సున్నితంగా తిరస్కరించిన విక్రమ్

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ లో రాజమౌళి- మహేశ్ ప్రాజెక్ట్ ఒకటి. భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో అగ్ర తారలు ఇందులో భాగం కానున్నారు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఏంటంటే.. తమిళ స్టార్ హీరో విక్రమ్‌న్ను ఈ చిత్రంలో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన నో చెప్పారని సమాచారం. విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్లు- తెలుస్తోంది. ప్రజంట్ ఈ వార్త వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతున్నప్పటికీ. ఇంతవరకు ఈ మూవీలోని ఒక్క పాత్రకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్.మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు- కూడా ఇటీ-వల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నట్లు- ప్రచారం. ప్రజంట్ మాధవన్ కూడా డిఫరెంట్ కం-టె-ంట్‌ను ఎంచుకుంటు మంచి మంచి సినిమాలు సిరీస్‌లో నటిస్తూ ఫామ్ లోనే ఉన్నారు. కానీ దీని గురించి కూడా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

# నెట్టింట పాపులర్..
# మన సీత



హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు- స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి.

# గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## నాటేందుకు సిద్ధంగా 40 లక్షల తాటి మొక్కలు

## అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్

## ఖమ్మంలో గౌడకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో పొన్నం

## హాజరైన మంత్రులు భట్టి తదితరులు





ఖమ్మం,యదార్థవాది విలేఖరి,జూన్9: గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని లక్ష్మి నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ-హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు-ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టు-కకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని.. కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదు. హైదరాబాద్‌లో కొన్ని ఫంక్షన్ హాల్స్, అందులో అయ్యే ఖర్చులు చూస్తే.. పేదవాడి జీవితం మొత్తం నడుస్తుందని అనిపిస్తుంది. హిమాయత్ నగర్ గౌడ సంఘం కమ్యూనిటీ- హాల్ నిర్మించారు. నిజాంబాద్‌లో రెండున్నర ఎకరాల్లో కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత స్థానం ఇస్తుంది. కుల వ్యవస్థ లేనిదే దేశం లేదు, కుల వృత్తులు లేనిదే కూడా దేశం లేదు. అందుకే కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలి. గౌడ వృత్తి గొప్ప వృత్తిగా చెప్పుకోవాలి. ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. రేవంత్ రెడ్డి సీఎం, భట్టి విక్రమార్క డిప్యూటీ- సీఎం అయ్యారు అంటే.. కారణం ఖమ్మం జిల్లానే' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దళిత బిడ్డ డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క కులగణన చేశారు. రిజర్వేషన్ తీసుకుని వచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్దామని చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అగ్రవర్ణాలు బ్రతికినట్లుగా కింది వర్గాలు కూడా బ్రతికేలా చూసేది కాంగ్రెస్ పార్టీ. సమాజంలో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా పేద వారికి ఫలాలు అందాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీది. గత ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష. వచ్చే సంవత్సరం నాటికి కమ్యూనిటీ- హాల్ పూర్తి చేసుకునే బాధ్యత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలదే. కులాలను, మతాలను ఇష్టపడితే తప్పులేదు.. ఇతర కులాలను, మతాలను కించపరచడం తప్పు' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకి దేవాలయం వంటిది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖమ్మం జిల్లా ఎంతో తోడ్పాటు- అందించింది. నైపుణ్యం, చైతన్యం ఖమ్మం జిల్లాలో ఉంది. అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడించింది. లక్ష 78 వేల కోట్ల విదేశీ నిధుల తెచ్చాం. పదేళ్ల పాటు-రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అప్పుల ఊబిలోకి నెట్టి బీఆర్ఎస్ పలాయనం బాట పట్టింది. ఈ నెలలో కార్పొరేషన్, డైరెక్టర్లను భర్తీ చేస్తాం. గుజరాత్ తరహాలో పార్టీ పదవుల ఎంపిక వుంటు-ంది. కార్యకర్తలను నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్. క్రింది స్థాయి కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది. మీ శ్రమ వల్లనే అధికారంలోకి వచ్చాం' అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# మరో దేశంలో అయితే కాళేశ్వరానికి బ్రహ్మారథం

## బద్నాం చేయడమే కాంగ్రెస్, బిజెపిల లక్ష్యం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్9: మరో దేశంలో అయితే కాళేశ్వరానికి బ్రహ్మరథం పట్టేవారని కెటిఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌అన్నారు. కాళేశ్వరం అంశంపై ఏర్పాటు- చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కేటీ-ఆర్ కాళేశ్వరం గురించి మీడియాతో మాట్లాడారు. మరో దేశంలో ఈ ప్రాజెక్టును నిర్మించి ఉంటే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని, మన దేశంలో కాంగ్రెస్, భాజపా రాజకీయాలకు పావుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అనేది వ్యక్తిగత నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగంపై ఉంటు-ంది. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదు. కాళేశ్వరం అంశంలో దాచాల్సిందేమీ లేదు. అసత్య ఆరోపణలు చేస్తూ నోటీ-సులతో వేధిస్తున్నారు. కమిషన్ ముందు హరీశ్‌రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ కొత్తగా చెప్పేదేమీ ఉండదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరూ భారాసలో లేరు. మీడియా మేనేజ్‌మెంట్‌తో ప్రధాని మోదీ దృష్టిలో పడేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

# ఉపాధి కార్మికులకు శుభవార్త

## ఉపాధి పనుల కోసం 176.35 కోట్లు విడుదల

అమరావతి, యదార్థవాది విలేఖరి, జూన్9: ఉపాధి హామీ పనిచేసేవారికి గుడ్‌న్యూస్ చెబుతూ ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. ఉపాధి హామీ పథకం పనుల కోసం 176.35 కోట్ల రూపాయల నిధుల విడుదలకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది.. 2025-26 ఏడాదిలో తొలి విడతగా మంజూరు చేసిన కేంద్ర నిధులను.. ఉపాధి హామీ పథకం పనుల కోసం విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. నిబంధనల మేరకు నిధులు వినియోగానికి చర్యలు తీసుకోవాలని ఏపీ పంచాయతీరాజ్ డైరెక్టర్ కు ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.. కాగా, ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న కార్మికులకు మేలు చేకూర్చేలా కీలక నిర్ణయాలు తీసుకుంటు-న్నారు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్.. వీరికి రోజూ వారి వేతనం రూ.307కు పెంచారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీ-వల అమరావతిలో నిర్వహించిన ఉపాధి శ్రామికుల ఆత్మీయ కలయికలో భాగంగా బీమా పరిహారంపై కూడా ప్రకటన చేసిన విషయం విదితమే.. ఉపాధి హామీ పని చేస్తూ.. ఆ ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించినా, తీవ్ర అంగవైకల్యానికి గురైనా ఆ కుటు-ంబ సభ్యులకు బీమా వర్తింప జేయనున్నారు.. ఇది ఇప్పటి వరకు గరిష్ఠంగా రూ.50వేలుగా ఉండగా.. దానిని కూటమి ప్రభుత్వం రూ.4 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది..

# అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన



అమరావతి, యదార్థవాది విలేఖరి, జూన్9: ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని పేర్కొన్నారు.రాజధాని అమరావతిలోని మహిళలను కించపరిచిన నేపథ్యంలో సాక్షి ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస రావు అరెస్ట్ చేయడంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా.. ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్ట కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు. సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారని గుర్తు చేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్ట్‌లు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా?.. అవి ఇప్పటికీ కొనసాగడం లేదా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారి కాదన్నారు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్ష సాధిస్తున్నారని చెప్పుకొచ్చారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే.. అందులో ఏడాది గడిచిపోయిందన్నారు. మిగిలిన నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండంటూ సీఎం చంద్రబాబుకు హితవు పలికారు.

# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

**జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు**

**ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు**

**ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సిలింగ్**

**కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు**

**కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్**



హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్9: మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనుడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు. ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చారని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

# చర్చలో అమరావతి ప్రస్తావన ఎందుకు?

విజయవాడ,జూన్9(ఆర్ఎన్ఎ): న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎవరినీ క్షమాపణ కోరలేదని ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ తెలిపారు. టీవీ చర్చ సందర్భంగా అమరావతిపై అసభ్యంగా మాట్లాడారని, ముందస్తు వ్యూహం ప్రకారమే ఇలా అన్నట్లు అనిపిస్తోందని అన్నారు. చర్చలో ఇలాంటి విషయాలను దూరంగా పెట్టాలని, అలా మాట్లాడే వారి వ్యాఖ్యలను ఖండించాల్సి ఉందన్నారు. కానీ అలా జరగలేదన్నారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆలపాటి మాట్లాడారు. ఎక్కడో కథనం రావడం.. దానిని కావాలని చర్చలో ప్రస్తావించడం చూశాం. అమరావతిని టార్గెట్ చేసి ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అనిపిస్తోంది. ఈ వ్యాఖ్యలతో కొందరికి బాధ కలిగి ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ ఛానల్‌ను నడుపుతున్న యాజమాన్యం ఎవరో అందరికీ తెలుసు. ఇంత చౌకబారు జర్నలిజం ఎందుకు వచ్చిందో ఆలోచించాలి. వారి పార్టీ అజెండా కోసం ఈ ఎ÷-లాట్‌ఫామ్‌ను వాడుకుంటున్నారు. ఆంగ్లపత్రిక కథనంలో ఎక్కడా అమరావతి ప్రస్తావన లేదు. చర్చలో ఆ సందర్భాన్ని ఎందుకు జోడించారో వివరణ ఇవ్వాలి. రాజకీయాలు జోడించాల్సిన అవసరం ఎవరికీ లేదని ఆలపాటి పేర్కొన్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.